

కీ॥శే॥ ఎలుగం లింగయ్య గారు

మరణం: 07-01-2025

## పెద్దకార్యం

తేది: 17-01-2025

మీరు మాపై చూపిన ప్రేమ, ఆప్యాయతలు
మా భవిష్యత్తును నిర్మించిన మీ కృషి
మా మనస్సులో ఎప్పటికీ నిలిచే ఉంటాయి.
కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి
మా భవితకు బంగారు బాటలు వేసి
అకాల మరణంతో
అనంతలోకాలకు వెళ్ళిన మీ పవిత్ర ఆత్మకు
శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

- మీ కుటుంబ సభ్యులు



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్

శుక్రవారం | 17 | జనవరి | 2025 ◆ పేజీలు : 6





## లబ్ధిదారుల జాబితా రూపకల్పనకై

# పకడ్బందీగా క్షేత్రస్థాయి పరిశీలన

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

2 లో..






## ఆక్సిడెంట్ లో చిక్కు కున్న వారిని రక్షంచేందుకు శ్రమించిన నిర్మల్ పోలీసులు



2 లో...

## గండ్రత్ సుజాత కు ఘన స్వాగతం



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 16, (ప్రజా జ్యోతి)**

అమెరికా పర్యటనను దిగ్విజయంగా పూర్తి చేసుకొని గురువారం ఆదిలాబాద్ విచ్చేసిన మాజీ టి.పి.సి.సి. సభ్యురాలు గండ్రత్ సుజాత ఆశన్నలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘణ స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా ఆమె కు శాలువా కప్పి పూల బొకేతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ డి సి సి అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ టౌన్ ప్రెసిడెంట్ వాసీం, మాజీ కౌన్సిలర్, మూర్తుజా, ఎస్సీ సెల్ శివాజీ కాంబ్లె, సేవ దళ్ అధ్యక్షులు మోతీ రాం, జైనథ్ మైనారిటీ మండల అధ్యక్షులు సయ్యద్ సర్ఫరాజ్, సీనియర్ నాయకులు మునీర్ , అక్తర్, రసూల్ ఖాన్, గౌస్, మి నాజ్, హనీఫ్, ముస్తఫా, దత్తు, ఆశన, ఎజాస్, యూసఫ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరు లు పాల్గొనారు.

## లబ్ధిదారుల జాబితా పకడ్బందీగా

# క్షేత్రస్థాయి పరిశీలన జరగాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### జిల్లాలోని పలు గ్రామాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 16, (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ పథకాల అమలుకు చేపడుతున్న సర్వేను ఎలాంటి తప్పులకు తావివ్వకుండా పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గురువారం సిరి కొండ మండలం రాయిగూడ, కొండాపూర్, పొన్న, గ్రామాల లో పర్యటించి సంబంధిత అధి కారులు చేస్తున్న రేషన్ కార్డు లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల సర్వే సూపర్ చెక్ ల ఫీల్డ్ వెరిఫికేషన్ ను దగ్గరుండి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఈ నెల 26 న రిపబ్లిక్ డే పురస్క రించుకుని రాష్ట్ర ప్రభుత్వం అమలు లోకి తేనున్న రైతు భ రోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్ర మాలకు సంబంధించి

మిగతా 2 లో...



## ఆక్సిడెంట్ లో చిక్కు కున్న వారిని రక్షంచేందుకు శ్రమించిన నిర్మల్ పోలీసులు



**నిర్మల్ అర్బన్ జనవరి 16 ( ప్రజాజ్యోతి )**

మామడ మండలానికి దగ్గరలో మహీంద్రా సుప్రో, ప్రైవేట్ ట్రావెల్స్ బస్ లొ కడెం కు పెండ్లి కి వెళ్తున్న సందర్భంగా బస్ ఢీ కొనగా టాటా సుప్రొ వాహన డ్రైవర్ ఇరుక్కుపోయాడు. దింతో రహదారి మీద ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. హుటాహుటిన వెళ్లిన నిర్మల్ పోలీసులు డ్రైవర్ని తీసి అంబులెన్స్ లో నిర్మల్ ఆసుపత్రికి పంపారు.బస్సులో ఉన్నప్రయాణికుల కోసం ఆర్టీసీ బస్సులో కడెంకిపంపారు.ఇందులోసిఐ నవీన్‌కుమార్,ఆర్.ఐలురమేష్,రాంనిరంజన్‌రావు,ఎస్ఐలుసందీప్,సుమలత .ఆర్,ఎస్ఐ రవి కుమార్ లు ఉన్నారు.

## పసుపు బోర్డు ప్రారంభం రైతు కంట్లో ఆనందం



**ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 16**

నిజామాబాద్ జిల్లా కేంద్రంగా కేంద్రీయ పసుపు బోర్డు ఏర్పాటుపై బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని కొనియాడారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ బోర్డు ఏర్పాటుతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, రైతులు ఇకపై ఈ బోర్డు ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బోర్డు ఏర్పాటులో రైతుల కృషితో పాటు ఎంపీ ధర్మపురి అరవింద్ గారి కృషి కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మరాజు, తక్కల రమణ రెడ్డి, ముత్యం రెడ్డి, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు వీరేశ్, విలాస్, పోతన్న, వొడిసెల అర్జున్, అర్జున్, సాహెబ్ రావ్, శ్రవణ్, రాజేశ్వర్ రెడ్డి, చంద్రకాంత్, తిరుమల చారి, దినేష్, విజయ్, కార్తీక్, సుంకరి సాయి, కొండాజీ శ్రావణ్, ఎల్లయ్య, లక్ష్మారెడ్డి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ.



**నిర్మల్ అర్బన్ జనవరి 16 ( ప్రజాజ్యోతి )**

దిలావర్‌పూర్ మండలం వడ్డేపల్లి గ్రామంలో వడ్డెర సంఘ నూతన భవన నిర్మాణానికి గురువారం బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. సంఘ భవనం మంజూరు చేయించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారుల జాబితా రూపకల్పనకై పకడ్బందీగా క్షేత్రస్థాయి పరిశీలన

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ అర్బన్ జనవరి 16 ( ప్రజాజ్యోతి )**

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ, వార్డు సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి ఆమె వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల అందేలా సమగ్ర లబ్ధిదారుల జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్న పథకాలకు సంబందించి అర్హులైన లబ్ధిదారుల ఎంపికను ఈనెల 19వ తేదీలోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అర్హులను గుర్తించాలని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీకి కుటుంబ ఆదాయం, భూములు వంటి విషయాలను ప్రమాణికంగా తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు వివిధ పథకాలకు సంబందించి అధికారులు గుర్తించిన లబ్ధిదారుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజాపాలనలో వివిధ పథకాలకై ధరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్రాంతాల్లో వార్డు ఆఫీసర్లు దరఖాస్తుదారుల వివరాలు పరిశీలించి అర్హులను గుర్తించాలన్నారు. రైతు భరోసా పథకానికి సంబందించి పంటను సాగు చేస్తున్న భూములను పారదర్శకంగా గుర్తించాలని తెలిపారు. సాగుకు యోగ్యం కానీ భూములు, గుట్టలు, వెంచర్లు, సాగు నీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, రైల్వే లైన్, రహదారుల కోసం తీసుకున్న తదితర భూముల వివరాలు జాబితాలో ఉండరాదని, సాగుకు యోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా తయారు చేసి, క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, ఆయా సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా పూర్తి పారద్శకత, నిబద్ధతతో క్షేత్ర స్థాయి పరిశీలన ప్రక్రియను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు సర్వే పూర్తికాని అర్హులందరూ ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో తమ వివరాలు తెలియజేయాలని, ఏవైనా సందేహాలు ఉంటే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ (6305646600)ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో నిర్మల్, భైంసా ఆర్డీఓ లు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డిలు, జెడ్పీ సిఈఓ గోవింద్, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, డిఆర్డీఓ విజయలక్ష్మి, వ్యవసాయాధికారి అంజిప్రసాద్, డిఎస్ఓ కిరణ్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల జాబితా పకడ్బందీగా క్షేత్రస్థాయి పరిశీలన జరగాలి





(మొదటి పేజీ తరువాయి...)

క్షేత్రస్థా యిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూ పొందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం ఫీల్డ్ వి జిట్ ను పరిశీలించి అధికారు లను ఆదేశించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జిల్లాలోని అర్హు లైన ప్రతి కుటుంబానికి సంక్షే మ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా, లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారు లు సమన్వయంతో పని చే యాలని సూచించారు. ఈ నెల 16 నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరి పి జాబితాను రూపొందించాల ని ఆదేశించారు. ఈ నెల 21 నుండి చేపట్టనున్న గ్రామ సభలలో ఆ జాబితాను ప్రవేశపెట్టి, ఆమోదం పొందిన మీదట అ ర్హుల జాబితాను కలెక్టర్ కార్యా లయంలో అందించాలని, ఇం దిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అర్హులైన కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూ పాయలు, మొదటి విడతగా 6 వేల రూపాయలు అందించడం జరుగుతుందని, భూమి లేని ని రు పేదలు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో కనీసం 20 రోజులపాటు పని దినాలు ఉన్న వారి వివరాలతో అర్హుల జాబితా రూపొందించాలని, ఉపాధి హామీ కూలీల ఆధార్ కార్డును అనుసంధానం చేయ డం జరిగిందని తెలిపారు. రై తు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారు చేయా లని, ఎట్టి పరిస్థితులలో సాగు కు యోగ్యం కానీ భూములు, గుట్టలు, నివాసాలు కలిగిన ఇ తర భూములు, వెంచర్లు, భూ సేకరణ కింద తీసుకున్న సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, రైల్వే లైన్, రహదా రుల కోసం తీసుకున్న భూము ల వివరాలు జాబితాలో ఉండ కూడదని తెలిపారు. సాగుకు యోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా తయారు చేయాలని, వ్యవసాయ అధికా రులు రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాల ని తెలిపారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చే యాలని, గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారి వార్షిక ఆదా యం లక్షా 50 వేల రూపాయ లు, పట్టణ ప్రాంతాలలో నివ సించే వారికి 2 లక్షల రూపా యలకు మించి ఉండకూడదని తెలిపారు. రేషన్ కార్డులలో పే ర్ల తొలగింపులు, కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయా ల్సి ఉంటుందని అన్నారు. ఇం దిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ జిల్లాలో దాదాపుగా పూర్తయ్యిం దని, అర్హులైన వారి జాబితా క్షేత్రస్థాయిలో మరోమారు సమగ్ర పరిశీలన జరపాలని, వార్డు స భలు, గ్రామ సభల ద్వారా అ ర్హులైన వారి జాబితా రూపొం దించి మండల పరిషత్ అభివృద్ధి అధికారుల లాగిన్ ద్వా రా కలెక్టర్ లాగిన్‌కు పంపించాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనకు పంచాయతీ కార్యదర్శులు, మండల వ్యవసాయ విస్తరణాధికారులు, ఉపాధి హా మీ పథకం క్షేత్ర సహాయకులు, రెవెన్యూ సిబ్బందితో కూడిన బృందాలు పరిశీలన ప్రక్రియ ని ర్వహిస్తారని తెలిపారు. ఎలాం టి తప్పిదాలకు తావు లేకుం డా, ప్రభుత్వ మార్గదర్శకాలక ను గుణంగా, ఆయా సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారి కి లబ్ధి చేకూరేలా పూర్తి పారద్శకత, నిబద్ధతతో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను నిర్వహిం చాలని తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ తుకారాం, డి ఎల్ పిఓ ఫణీంద్ర, ఎంపిడిఓ రవిందర్, ఏఈఓ ప్రవీణ్, మండల వ్యవసాయ అధికారి, ఉన్నారు.

# బాధ్యతతో విధులు నిర్వర్తించాలి





### --రామగుండం కమిషనర్ ఎం. శ్రీనివాస్

### --ఎస్సైలుగా పదోన్నతి పొందిన పోలీసులను అభినందించిన సి.పి

*మంచిర్యాల ప్రతినిధి...జనవరి 16.. ప్రజాజ్యోతి.*

పదోన్నతి పొందిన పోలీసులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని పదోన్నతి తో మరింతగా బాధ్యత పెరుగుతుందని రామగుండం కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏ.ఎస్.ఐ లు గా పనిచేస్తూ ఎస్.ఐ గా పదోన్నతి పొందిన 13 మంది పోలీసులను అభినందించి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కష్టపడి పనిచేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందన్నారు.ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదే విధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటారని మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలన్నారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి.సి.పి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏ.సీ.పీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ ఏ.సీ.పీ నర్సింహులు, ఏ.ఆర్ ఏ.సి.పి ప్రతాప్, సుందర్ రావు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయుసీ జనరల్ సెక్రటరీగా ఎనుగు రవీందర్ రెడ్డి

*నస్పూర్, జనవరి 16 (ప్రజాజ్యోతి ):*

ఐఎన్టీయుసీ యూనియన్ జనరల్ సెక్రటరీగా ఎనుగు రవీందర్ ని నియమించారు. వివిధ యూనియన్లలో పనిచేసిన రవీందర్ రెడ్డి కార్మిక సమస్యలపై ముందుంటాడని యూనియన్ లీడర్లు తెలిపారు. జనరల్ సెక్రటరీగా నియమించిన ఆల్ ఇండియా అధ్యక్షులు సంజీవ రెడ్డి, తెలంగాణ కనీస వేతనాల కమిటీ బోర్డు చైర్మన్ ఐఎన్టియుసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ లకు రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతానని, కార్మిక సమస్యలపై పోరాడుతానన్నారు.



## ఈ నెల 18న జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష

### --జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య

*మంచిర్యాల ప్రతినిధి... జనవరి 16.... ప్రజాజ్యోతి.*

జిల్లాలో ఈ నెల 18న జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశం కొరకు ఈ నెల 18న ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 7 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ట్రినిటీ ఉన్నత పాఠశాల, మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కార్మెల్ కాన్వెంట్ ఉన్నత పాఠశాల, చెన్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మందమర్రి పట్టణంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, బెల్లంపల్లి పట్టణంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల లలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు.

## సామూహిక నోముల పంపిణీ

*బెల్లంపల్లి, జనవరి 16(ప్రజాజ్యోతి )*




మంచిర్యాల జిల్లా ; బెల్లంపల్లి నియోజకవర్గంలో వాసవి క్లబ్ తాండూర్ ఆధ్వర్యంలో సామూహిక నోముల పంపిణీ కార్యక్రమం గురువారం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఐబీ తాండూర్ లో నిర్వహించారు ఈ కార్యక్రమాములో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సంక్రాంతి నోములు ఇచ్చుకున్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి



*జన్నారం జనవరి 16 (ప్రజా జ్యోతి న్యూస్ )*

జన్నారం శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని జన్నారం ఎస్ఐ రాజవర్ధన్ కోరారు. గురువారం మండలం కలమడుగులో ఉన్న రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఆయన ప్రారంభించారు. ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. గ్రామాలలో నేరాలు, దొంగతనాల నివారణకు, శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సాగర్ గౌడ్, నాయకులు, తదితరులు ఉన్నారు.

## సాగుకు యోగ్యం కానీ భూములపై సర్వే



*జన్నారం జనవరి 16( ప్రజా జ్యోతి న్యూస్)*

జన్నారం మండలంలోని కొత్తపేటలో సాగుకు యోగ్యంకానీ భూములపై మండల అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్తపేట గ్రామ శివారులో స్థానిక తహశీల్దార్ రాజ మనోహర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సంగీత, ఏఈఓ అక్రమ్, పంచాయతీ కార్యదర్శిల ఆధ్వర్యంలో సాగుకు యోగ్యం కానీ భూముల సర్వే నిర్వహించారు. రైతు భరోసా విషయమై ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేను నిర్వహించామని వారన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లించాలి

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్




*బెల్లంపల్లి, జనవరి 16(ప్రజాజ్యోతి )*

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ చదువుతున్న 1, 3, 5 సెమిస్టర్ల విద్యార్థిని విద్యార్థులు పరీక్ష ఫీజును ఈ నెల 30వ తేదీలోపు చెల్లించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.ఏకాంబరం తెలిపారు. ఈ సెమిస్టర్ లకు సంబంధించిన పరీక్షలు మార్చి నెలలో జరగనున్నాయని పేర్కొన్నారు. కావున విద్యార్థులు పై విషయాన్ని గమనించి వెంటనే ఫీజు చెల్లించాలని సూచించారు. ఇతర వివరాలకు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని కోరారు.

## 17 మంది ఏఎస్ఐ లకు ఎస్.ఐ లుగా పదోన్నతి



**బెల్లంపల్లి, జనవరి 16(ప్రజాజ్యోతి)**

కాళేశ్వరం జోన్లో గురువారం రోజున 17 మంది ఏఎస్ఐ లకు ఎస్ఐ లుగా రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ రావు పదోన్నతి కల్పించారు. మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకొని ఇటీవలే వచ్చిన వారికి వెంటనే ప్రమోషన్ ఇవ్వడం పట్ల పోలీస్ శాఖలో, వారి కుటుంబాల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఎస్.ఐ లుగా పదోన్నతి పొందిన వారిలో దుర్గం లలిత, బి. శిరీష, శారద, రామ లక్ష్మి, శ్రీనివాస్, నాందేవ్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ



**రామకృష్ణాపూర్, జనవరి 16(ప్రజాజ్యోతి):**

రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన స్వర్గీయ నూకల మోహన్ రావు జన్మ దినం పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇండియన్ రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రాల్లో తల సేమియా, సైకిల్ సెల్ పిల్లలకు, మోహన్ రావు కుటుంబ సభ్యులు పండ్లు స్వీట్లు బిస్కెట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నూకల నాగలక్ష్మి మాట్లాడుతూ తన భర్త 60వ జన్మదిన వేడుకలు తల సేమియా పిల్లలతో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఇలాంటి కార్య క్రమం చేయడం మూలంగా వారి ఆత్మకు శాంతి చేకూరుతుందని తెలిపారు. పట్టణ ప్రజలు తమ జన్మదిన వేడుకలను రక్త నిధి కేంద్రాల్లో రక్తదానం చేసి తల సేమియా వ్యాధిగ్రస్తులకు పండ్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా జరుపుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నూకల నాగలక్ష్మి, నూకల వెంకటకృష్ణ, నూకల జగదీష్, క్యాంప్ ఆర్గనైజేషన్ ప్రేమ్ కుమార్ సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెషల్ మెడికల్ క్యాంప్



**బెల్లంపల్లి, జనవరి 16(ప్రజాజ్యోతి)**

మంచిర్యాల జిల్లా; బెల్లంపల్లి నియోజకవర్గం లో కాసీపేట మండలంలోని మారుమూల గిరిజన గ్రామంలో ఐ టి డి ఏ ఆధ్వర్యంలో స్పెషల్ మెడికల్ క్యాంపు నిర్వహించారు, గురువారం దేవపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దాపూర్ లో మెడికల్ క్యాంపు ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ గుప్తా ప్రారంభిం చారు,వారితో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్, సూపరింటెంట్ డాక్టర్ భీష్మ, ఉట్నూర్ అదనపు జిల్లా వైద్యాధికారి మనోహర్ ఆధ్వర్యంలో 60 మంది గిరిజనులకు వైద్య సేవలు అందించారు.

### దాడి చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోకపోతే

# డీజీపీ కార్యాయం ఎదుట ధర్నా చేస్తాం





### - బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

**నస్పూర్, జనవరి 16 (ప్రజాజ్యోతి):**

మంచిర్యాల పట్టణంలో బీజేపీ నాయ కుడు మెట్టుపల్లి జయరామ రావు పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడి ఖండిస్తూ దాడి చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని చట్ట పరంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురు వారం బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్య క్షులు రఘునాథ్ వెరబెల్లి, బిజెపి నాయ కులు బిజెపి జిల్లా కార్యాలయం నుండి డీసీపీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టడం జరిగింది. అనంతరం డీసీపీ కార్యాలయంలో డీసీపీ ని కలిసి మంచి ర్యాల జిల్లాలో గత సంవత్సరం నుండి ప్రతిపక్ష నాయకుల పై దాడులు జరుగు తున్న దాడులు చేస్తున్న వారి పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రఘునాథ్ తెలియజేయడం జరిగింది. బీజేపీ నాయకుడు జయరామ రావు పై అమా నుషంగా ముగ్గురు యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకుల అండతో దాడి చేయడంతో వారు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు తెలిపారు. దాడి చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మరొక సారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డీసీపీ గారికి వినతి పత్రం అందజేయడం జరి గింది. వినతి పత్రం తో పాటు గతంలో జరిగిన సంఘటనలు పై పత్రిక వార్తల్లో వచ్చిన పత్రిక కథనాల పత్రులను జత చేసి వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ మంచిర్యాల నియోజకవ ర్గంలో ఎన్నడు లేని విధంగా గతంలో ఎంతో మంది ఎమ్మెల్యేలుగా పనిచేసిన ఇలాంటి దాడుల సంస్కృతి మంచిర్యాల నియోజకవర్గంలో చోటు చేసుకోలేదని అన్నారు. గత ఏడాది నుండి ప్రేమ్ సాగర్ రావు ఎమ్మెల్యే అయిన నాటి నుండి పలువురు యువకులను దురల వాట్లకు బానిసలను చేసి ప్రతిపక్ష నాయ కుల పై దాడులకు దిగుతున్నారు అని అన్నారు. మంచిర్యాల లో ఎన్నడూ లేని విష సంస్కృతిని తీసుకవచ్చారని ప్రశాంతంగా ఉన్న మంచిర్యాలను అల జడులను, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఒక్క వ్యక్తి ఎమ్మెల్యే పేరు చెప్పుకుంటూ బ్యాచ్ లను మెయింటైన్ చేస్తూ వ్యాపారస్తు లను, ప్రతి పక్ష పార్టీ నాయకులను బెది రిస్తూ వసూళ్లకు పాల్పడతున్న ఎమ్మెల్యే మాత్రం స్పందించకుండా దాడులు చేపిస్తున్న వారికి అండగా నిలుస్తున్నా రని అన్నారు. మంచిర్యాల లో ఇలాంటి విష సంస్కృతి ని ప్రోత్సహించడం సరి కాదని ప్రజాస్వామ్యంలో ప్రశ్నించి హక్కు అందిరికీ ఉందని ఏదైన ఉంటే న్యాయం బద్ధంగా కొట్లాడాలని హితవు పలికారు. ఇంకొసారి ఇలాంటి దాడు లకి పాల్పడితే సహించేది లేదని బీజేపీ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు అని హెచ్చరిం చారు. దాడి చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో డీజీపీ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతా మని తెలిపారు. మంచిర్యాల లో శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత పోలీ సుల పై ఉందని పట్టణాన్ని ప్రశాంతగా ఉండటానికి ఎలాంటి దాడులకు ప్రేరేపి స్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గం అశోక్, పెద్దపల్లి పురుషోత్తం, నగు నూరి వెంకటేశ్వర గౌడ్, గాజుల ముఖేష్ గౌడ్, తుల ఆంజనేయులు, అమీరిశెట్టి రాజు, సత్రం రమేష్, నాగి రెడ్డి హేమంత్ రెడ్డి, వీరమల్లు హరి గోపాల్, గడ్డం స్వామి రెడ్డి, గోపతి. రాజన్న, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, కర్రె లచ్చన్న, మోటపలుకుల గురు వయ్య, గాదె శ్రీనివాస్, జోగుల శ్రీదేవి, మోతే సుజాత, బియ్యాల సతీష్ రావు, పల్లి రాకేష్, ముదాం మల్లేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేయవద్దు





**నస్పూర్, జనవరి 16 (ప్రజాజ్యోతి):**

గత కొన్ని నెలల నుండి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పై కాంగ్రెస్ పార్టీ పై దుష్ప్రచారాలను చేస్తున్న బిజెపి నాయకుల పైన ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. బుధ వారం రోజున బైపాస్ రోడ్ చేపల మార్కెట్ వద్ద బిజెపి నాయకుడు మెట్టుపల్లి జయరామ రావు పై జరిగిన భౌతిక దాడిని కాంగ్రెస్ పార్టీకి అంట కట్టడం మంచిది కాదు. జయరామ రావు కు ఇతరులకు జరిగిన ఘర్షణకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు. వారి ఇరువురి మధ్య గొడవకు రాజకీయాలకు సంబంధం లేదు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక వ్యక్తిగత గొడ వలను ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీకి ముడి పెట్టడం సమంజసం కాదు. ఉదయం 9:30 గంటలకు జయరామ రావు పై దాడి జరిగితే రాత్రి 9:00 గంట లకు పోలీసులకు ఫిర్యాదు చేయడం వెనుక అంతర్యం ఏమిటో బిజెపి నేతలు జయరామ రావు చెప్పాలి. జయరామ రావు సతీమణి, రఘునాథ్ రావు, ముఖేష్ గౌడ్ లు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పై కుట్ర పూరితంగా బదనాం చేయాలనే ఉద్దేశంతో తప్పుడు ఫిర్యాదు చేశారు. మంచిర్యాల నియోజకవర్గంలో ఎక్కడ ఘర్షణలు, గొడవలు జరిగినా ఎమ్మెల్యే కనుసన్నలాలో జరుగుతున్నాయని అసత్య ప్రచారం చేయడం దారుణమైన విషయం. బిజెపి నేతలు తప్పుడు ఫిర్యా దులను, ప్రచారాలను కాంగ్రెస్ పార్టీ ఉపేక్షించబోదు. ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇవ్వాలని ప్రయత్నిస్తున్న బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రావు, ముఖేష్ గౌడ్, జయ రామ రావు భార్య లక్ష్మి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇక పైన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పై, కాంగ్రెస్ పార్టీ పై ఎవరు తప్పుడు ప్రచారం చేయకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిసిపి భాస్కర్ కి కాంగ్రెస్ పార్టీ నాయ కులు, మహిళ నాయకురాలు, యువ జన కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.

# నాను మహారాజ్ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.





నిర్మల్ అర్బన్ జనవరి 16 ( ప్రజాజ్యోతి )

సారంగాపూర్ మండలం బందరేవు తండా లో ప్రసిద్ధ నాను మహారాజ్ జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. గిరిజన సోదరుల ఆరాధ్య దైవం నాను మహారాజ్ ఆలయాన్ని దర్శించుకోవడం, జాతర ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో ప్రతీ గిరిజన మూరుముల గ్రామానికి కనీస సౌకర్యాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాను మహారాజ్ జాతర ఉత్సవాల్లో భాగంగా పలు క్రాడా కార్యక్రమాలు నిర్వహించారు. పోటీలో గెలిచిన క్రీడా కారులకు అభినందనలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి ను కలిసిన ఎమ్మెల్సి అభ్యర్థి

నిర్మల్ అర్బన్ జనవరి 16 ( ప్రజాజ్యోతి )

బిజెఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఉమ్మడి అదిలాబాద్ – మెదక్ – నిజామాబాద్ – కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గురువారం కలిశారు. ఈ సందర్భంగా రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల గురించి పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల మాహా సభలను విజయవంతం చేయండి: ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్

నిర్మల్ టౌన్ జనవరి, 16(ప్రజాజ్యోతి )




భవన ,నిర్మాణ కార్మిక సంఘం నిర్మల్ జిల్లా సమావేశం సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ఎస్ విలాస్ మాట్లాడుతూ భవనిర్మాణ కార్మికుల సమస్యలు రోజురోజుకు తీవ్రతరం అవుతున్నా యని అన్నారు నిర్మల్ జిల్లాలో యూపీ,ఎంపీ,రాజస్థాన్ ల నుండి వచ్చే కార్మికులు ఇక్కడ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని, కార్మిక చట్టాలు గాని, యూనియన్ నియమ నిబంధనలు పాటించడంలేదన్నారు. కార్మిక చట్టం ప్రకారము 8 గంటల పని చేయాలని, యూనియన్ లో సభ్యత్వం తీసుకొని, నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని భవనిర్మాణ కార్మికులు ఐక్య మతంతో పోరాటం చేయాలన్నారు. మండల మహాసభలు నిర్వహించడానికి ఈ నెల 21న భైంసా,ఫిబ్రవరి 1న ఖానాపూర్,నిర్మల్ ఫిబ్రవరి 5న జరపడానికి తీర్మానించామని తెలిపారు. అదేవిధంగా జిల్లా మహాసభలో ఫిబ్రవరి 24న నిర్వహించడానికి నిర్ణయించమన్నారు. మండల మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భవనిర్మాణ కార్మికులు మేస్త్రీలు , పెయింటర్లు,పీఓపి, వడ్రంగులు వడ్డర్లు కార్పెంటర్లు ,ప్లంబర్,ఎలక్ట్రిషన్లు, అదేవిధంగా 19 రకాల భవనిర్మాణ కార్మికులు ఈ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని, మండల మాహా సభలు,జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ,సభ్యత్వం కూడా చెల్లించాలని భవనిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కామ్రేడ్ కుమార్ కామ్రేడ్ నజీర్ కామ్రేడ్ అంబదాస్ ,కామ్రేడ్ ఉపాలి కామ్రేడ్ చిలుకూరిస్తారి కామ్రేడ్ లతీఫ్ కామ్రేడ్ బాలు కామ్రేడ్ కడ కుంట్ల నర్సింలు కామ్రేడ్ భూక్య రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

## కొత్త రేషన్ కార్డు దరఖాస్తుల సర్వే



నిర్మల్ అర్బన్ జనవరి 16 ( ప్రజాజ్యోతి )

నిర్మల్ జిల్లా పింజారిగుట్టలో గురువారం కొత్త రేషన్ కార్డు అభ్యర్థుల వివరాలు సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ అక్బర్, సర్వే సిబ్బంది తదితరులు ఉన్నారు

## ఎమ్మార్పీఎస్ కౌటా బి నూతన కార్యవర్గం ఎన్నిక

బోథ్, జనవరి 16 (ప్రజా జ్యోతి )



ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేప్ గణేష్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు కుడాల స్వామి, జిల్లా నాయకులు అన్నేపాగ అశోక్, కారం రవి సమక్షంలో బుధవారం బోథ్ మండలంలోని కౌటబి గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులు పాలెపు గంగయ్య ఉపాధ్యక్షులు పర్ల హరిప్రసాద్ ప్రధాన కార్యదర్శి గడ్డం గంగాధర్ కార్యదర్శి పోనకంటి జైపాల్ సంయుక్త కార్యదర్శి జొన్నల సాయన్న ప్రచార కార్యదర్శి నల్ల హరికాంత్ కోశాధికారి అడ్యాల జ్ఞానేశ్వర్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ సర్వే పరిశీలించిన కాంగ్రెస్ యువజన ఉప అధ్యక్షులు కిషన్ వాంకిడి

ప్రభుత్వ పథకాలకు అవగాహన కల్పిస్తూ సర్వే



వాంకిడి, జనవరి 16 (ప్రజాజ్యోతి )

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రం లో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వే కాంగ్రెస్ పార్టీ వాంకిడి మండల యువజన ఉప అధ్యక్షులు కిషన్ పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జాగ్రత్తగా ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయాలని ప్రభుత్వ పథకాలకు అర్హులైన ఏ ఒక్కరికి నష్టం జరగకూడదు అన్నారు అలాగే త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతుభరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల ప్రక్రియ తదితర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సర్వే కొనసాగించాలన్నారు అలాగే మండల గ్రామ కార్యకర్తలు కూడా వారివారి పరిధిలో జరుగుతున్న సర్వేలలో పాల్గొని ప్రజలకు ఇబ్బంది లేకుండా సహాయ సహకారాలు అందించాలని సూచించారు..ఈ కార్యక్రమం గ్రామపంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఐ మాస్ట్ లైట్ ఏర్పాటు

బెల్లంపల్లి, జనవరి 16(ప్రజాజ్యోతి )



మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ గ్రామపంచాయతీ రైల్వే ట్రాక్ వద్ద గురువారం ఐ మాస్ట్ లైట్ ఏర్పాటు చేశారు ఎల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు నాయకులు పేర్కొన్నారు గదా పది సంవత్సరాల నుంచి పాఠశాలలో చీకట్లో నడుస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు ఆయన స్పందించి ఏర్పాటు చేయించారని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత


బెల్లంపల్లి, జనవరి 16(ప్రజాజ్యోతి )



బెల్లంపల్లి మండలంలోని ఆకెనపల్లి శివారు సర్వేనెంబర్ 64 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణపై రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు, గురువారం తాసిల్దార్ జోష్ణ ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణం కూర్చి వేశారు ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు ఏర్పాటు చేశారు నిర్మాణం చేపట్టే సబ్ స్టేషన్ కోసం కూడా స్థలాన్ని గుర్తించారు రూలర్ సీఐ అఫ్జలు ద్దీన్, ఎస్సై రమేష్ లు బందోబస్తు నిర్వహించారు.

## సిపిఐ జిల్లా కార్యదర్శి పై బోథ్ జర్నలిస్టు సంఘం ఫిర్యాదు

*బోథ్, జనవరి 16 (ప్రజా జ్యోతి )*



బోథ్ పాత్రికేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి పై గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ ప్రభాకర్ రెడ్డి జర్నలిస్టులను హెచ్చరిస్తూ కించపరిచే వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. దీంతో ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న జర్నలిస్టులు ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ పరిగణలోకి తీసుకొని ఫిర్యాదు చేశారు. ఇలా పాత్రికేయులపై ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేయడం తగదని తీవ్రంగా మండిపడ్డారు. ముఖ్యంగా ఆయనపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## సీనియర్ సిటిజన్స్ పట్ల జోగు రామన్న కృషి మరువలేనిది

### సీనియర్ సిటిజన్స్‌ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ




*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 16, (ప్రజా జ్యోతి )*

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జోగు రామన్న చేసిన అభివృద్ధి కి తోడ్పాటు అందిస్తూనే మరో పక్క సీనియర్ సిటిజన్స్ పట్ల ఆయన చూపిన గౌరవం, వినయత ఎన్నడు మరువలేని దని సీనియర్ సిటిజన్ లు హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యా లయంలో న్యూ ఇయర్ తో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ సీనియర్ సిటిజ న్ క్యాలెండర్ ను జోగు రామ న్నతో ఆవిష్కరించారు. సంఘ సభ్యులు జోగు రామన్న ని శాలువాతో ఘనంగా సత్కరించి స్వీట్లు తినిపించారు. సీని యర్ సిటిజన్‌ల విన్నపం మేరకు జోగు రామన్న ఎంతగానో కృషి చేశారని సభ్యులు పేర్కొన్నారు. అనంతరం జోగు రామ న్న మాట్లాడుతూ సీనియర్ సి టిజన్ ల సమస్యలు పరిష్కరించటానికి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చే సిందని వారి సమస్యలను ఎ ప్పటికప్పుడు పరిష్కరించడం లో ముందున్నామన్నారు. ప్ర స్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సై తం సీనియర్ సిటిజన్లను గౌర వించాల్సిన అవసరం ఉందని, లేనియెడల వారి సమస్యల ప రిష్కారానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నా యకులు ఇజ్జగిరి నారాయణ, సాజిదుద్దీన్, మెట్టు ప్రహ్లాద్, దమ్మాపాల్ ,నవతే శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సిద్ధాంతాలతో పనిచేసే నాయ కుడు రోకండ్ల రమేష్

### మాజీ మంత్రి జోగు రామన్న



*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 16, (ప్రజా జ్యోతి )*

దివంగత బిఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు రోకండ్ల రమేష్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే నాయకుడని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త నాయకుడు పార్టీలో చురుకు గా పనిచేయాలని ఆదిలాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షు డు, మాజీ మంత్రి జోగు రామ న్న అన్నారు. దివంగత రోకండ్ల రమేష్ పెద్ద కర్మ కార్యక్రమంలో మాజీ మం త్రి జోగు రామన్న పాల్గొని ఆయన చిత్రపటం వద్ద పూలను సమర్పించి శ్రద్ధాం జలి ఘటించారు. రోకండ్ల రమే ష్ పార్టీ బలోపేతానికి చేసిన కృషి, సేవలు ఎన్నడూ మరువలేమని జోగు రామన్న పేర్కొన్నారు. అనంతరం జైనథ్ మం డలం సాంగ్వి గ్రామంలో నిమ్మల రమేష్ రెడ్డి మాతృమూర్తి ని మ్మల లక్ష్మిబాయి పెద్ద కర్మ ది నం సందర్భంగా ఆమె చిత్రప టం వద్ద పూలు సమర్పించి ని వాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చం దాల రాజన్న, మెట్టు ప్రహ్లాద్, ఇజ్జగిరి నారాయణ, సాయి, బట్టు సతీష్, ప్రమోద్, తన్విర్, విజయ్ సెట్ , ఉగ్గే విట్టల్, బి ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కు ప్లెక్సీల పై ఉన్న ధ్యాస అభివృద్ధిపై లేదు







### టిఆర్ఎస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు సాజీదొద్దిన్

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 16,( ప్రజా జ్యోతి )*

కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి సారించడం మాని ఫ్లెక్సీ లపై దృష్టి సారించడం విడ్డూ రంగా ఉందని మైనార్టీ సీనియ ర్ నాయకులు సాజీదొ ద్దీన్ ఆ రోపించారు. స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువా రం మీడియా సమావేశం నిర్వహించి పలు విషయాలను వెల్ల డించారు. ఈ సంద ర్భంగా ఆ యన మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో మాజీ మంత్రి జోగు రామన్న వేల కోట్ల రూపాయలతో ఆదిలాబాద్ అభివృద్ధిని చేసి చూపించిన ఘనత ఆయనకు దక్కింద న్నారు. ప్రజా పాలన పేరుతో 200 నూనిట్లు కరెంటు, ఇండ్ల పంపిణీ, వృద్ధుల పింఛన్లు, రేషన్ కార్డుల పై దృష్టి సారించాలన్నారు. నేడు కాంగ్రెస్ పా ర్టీ నాయకులు బిజెపి నాయకులు వారితో పాటు ప్రభుత్వ యంత్రాంగం మొద్దు నిద్ర పో తుందన్నారు. ఒకపక్క అభి వృద్ధి పక్క దారి పడుతుంటే మరో పక్క ఆదిలాబాద్ తల మానికంగా ఉన్నటువంటి అ దిలాబాద్ కమాన్ కు కంది శ్రీ నివాస్ రెడ్డి ఫ్లెక్సీని తలగించే అభివృద్ధిని మూసి వేయడం సి గ్గుచేటు అని అన్నారు. జోగు రామన్న హాయంలో విశాల మంతమైన రోడ్ల తో పాటు హో ర్డింగులు ఏర్పాటు చేయడం జరిగిం దని వాటిని వాడుకోవా లని ఎద్దేవా చేశారు. జిల్లా కలె క్టర్ కార్యాలయం ముందుగేటు విరిగిపడిపోయి ఉన్నా ప్రభు త్వ యంత్రాంగం అక్కడ దృష్టి సారించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శంగా నిలుస్తుం దని కొనియాడారు. అదిలాబా ద్ కమాన్ కు కట్టిన కాంగ్రెస్ ఫ్లె క్సీలను అధికారులు తొల గించ కుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వచ్చిందని సాజిదొ ద్దీన్ హెచ్చరించారు. కలెక్టరేట్ కార్యాలయ గేట్లు కూడా పున రుద్ధరించాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో చందాల రాజన్న, దమ్మాపాల్, తన్న విర్, బుట్టి శివ, సంతోష్, ఐయూబ్, ఐన్సన్,అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవిత సత్యం.. భగవద్గీత

**–భగవంతుడు అందించిన అమూల్య సంపద**

**–సమస్యలను సమరంతో కాదు జ్ఞానంతో పరిష్కరించుకోవాలి**

**–గీతను చదవడమే కాదు ఆచరించాలి**

**–చెడు పై ఎప్పుడు మంచే విజయం**

**–శాంతులు వెల్లివిరియాలి మానవత్వాలు పరిమళించాలి**

**–అన్ని గ్రంథాల సారం మంచి మానవత్వమే**

**–బోథ్, సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్**

*బోథ్, జనవరి 16 (ప్రజా జ్యోతి )*

జై హింద్ సోషల్ మీడియా సమూహం ద్వారా బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు , సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్ లకు భగవద్గీత గ్రంథాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఎల్ ప్రవీణ్ మాట్లాడుతూ భగవద్గీత ప్రతి రోజూ చదవడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది, మనం వేగంగా మారుతున్న ప్రపంచంతో జీవితంలో కొన్ని విషయాలను గుర్తుంచుకోవడం కష్టం అవుతుంది కాబట్టి మన జ్ఞాపకశక్తిని మెరుగుపరచడం అవసరం. పఠనం మనం మెదడు యొక్క జ్ఞాపకశక్తి పనితీరును అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది. శరీరానికి వ్యాయామం ఎలా ఉంటుందో మనసుకు చదవడం అని అంటారు.కావున మన సాధారణ పట్టణ అలవాటు ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది. విభిన్న అభిప్రాయాలు మరియు దృక్కోణాల గురించి తెలుసుకోవడానికి భవద్గీత చదవడం సహాయపడుతుంది. ఆధ్యాత్మిక పుస్తకాలు ఎప్పటికీ తెలియని విషయాలను అందిస్తాయి. విశ్లేషణ నైపుణ్యాలు పెరుగుతాయి, భగవద్గీత రోజు పట్టణం చేయడం వల్ల గత దుర్మార్గాల నుండి విముక్తి లభిస్తుంది, భౌతిక జీవితం యొక్క మురికి నశిస్తుంది ఇలాంటి భగవద్గీత పఠనం ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన కలిగిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై హింద్ గ్రూప్ సభ్యులు మునిగెల శ్రీధర్,జాదవ్ పవన్,పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




# 20 న ప్రధాన మంత్రి జాతీయ శిక్షణ మేళా - 2025

### అభ్యర్థులందరికీ ముఖ్య సూచనలు

*ఆదిలాబాద్ బ్యూరో జనవరి 16, (ప్రజా జ్యోతి )*

ఈ నెల 20, న ఉట్నూర్ గిరిజ న ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ప్రధాన మంత్రి జాతీయ శిక్షణ మేళా (పిఎంఎన్ఎఎం) నిర్వ హించనున్నారు ఈ మేళా ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థు లకు శిక్షణ, ఉపాధి అవకాశా లను కల్పించడానికి విశేషంగా ఆహ్వానించబడుతోంది. ఐటిసి ఫుడ్ డివిజన్ (హైదరాబాద్), ఎల్ జి హోప్ (హైదరాబాద్), ఎల్& టి (పుణే) వంటి ప్రము ఖ కంపెనీలు ఈ మేళాలో పా ల్గొనబోతున్నాయి. **అభ్యర్థులకు ముఖ్య సూచనలు:** ఈ మేళాలో పాల్గొనదలచిన ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులు తమ పేరును ముందుగానే నమోదు చేసుకోవడం తప్పని సరి. గూగుల్ ఫారం లింక్: [https://forms.gle/8Qdht6JLMxHa9cis9] ద్వారా తమ వివరాలను న మోదు చేయవలెను. అభ్యర్థులు మేళాకు రాగానే కింద పే ర్కొన్న ధృవపత్రాలను తప్పని సరిగా తీసుకురావలెను. ఐటిఐ పాస్ సర్టిఫికెట్ , 10వ తరగతి మెమో, ఆధార్ కార్డ్, అప్రెంటీస్ రిజిస్ట్రేషన్ జిరాక్స్ కాపీ (www.apprenticeshipindia.gov.in లో రిజిస్ట్రేషన్ చేసు కున్నవారు) కార్యక్రమ వివరా లు 20 జనవరి సమయం ఉదయం 10:00 గంటలకు గిరిజన ప్రభుత్వ ఐటిఐ, ఉట్నూర్ ఈ కార్యక్రమం అభ్యర్థులకు పరిశ్ర మ అవసరాలకు అనుగుణం గా శిక్షణ పొందే, ఉపాధి పొందే అద్భుతమైన అవకాశం. కా వున అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నారు. ఈ సమా చారాన్ని అన్ని ప్రజలకు చేరవేసే విధంగా మీ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయ మని మనవి. మరింత సమాచారం కోసం: ప్రిన్సిపాల్ (ఎఫ్ఏసి), గిరిజన ప్రభుత్వ ఐటిఐ, ఉట్నూర్, అదిలాబాద్ జిల్లా, తెలంగాణ.